# కనిపించేదంతా దైవ స్వరూపమే

కాల గర్భములో కలసిపోయి, చర్మచక్షువులచేత చూడబడేవన్నీ మార్పుచెందేటటువంటివే. చర్మ చక్షువులు మార్పుచెందేటటువంటివి. చూడదగిన ప్రపంచముకూడా మార్పు చెందునదే. కనుక మానవుడు చర్మచక్షువులతో చూసి తృప్తి పడేటువంటిది అజ్ఞానము. కన్నులు కేవలం మానవులకు మాత్రమే కాదు. దానవులకు పశుపక్షి మృగాదులకుకూడా ఉంటున్నవి. చీమలకు దోమలకుకూడా ఉంటున్నవి కన్నులు. అవి కూడా చూస్తున్నవి. దృశ్య కల్పితమైన జగత్తును మానవుడు ఈ చర్మచక్షువులతో చూడగలిగినవన్నీకూడా కేవలము వింతగా భావిస్తున్నాడు. చింతలుగా అనుభవిస్తున్నాడు. కాని ఇది మానవునికి సంబంధించిన సత్యదృష్టికాదు,

మానవుడు జ్ఞాన చక్షువుతో జగత్తును చూసి ఆనందించాలి. విజ్ఞాన సుజ్ఞాన ప్రజ్ఞానవంతుడైన మానవుడు కేవలం చర్మచక్షువులతోనే తృప్తిపడే స్వభావము కేవలం అల్ప స్వభావము. మానవత్వము దివ్యత్వముతో కూడినది. దివ్యదృష్టిని మనము సంపాదించుకోవాలిగాని చర్మదృష్టిని మాత్రం అభివృద్ధి పరచుకోవటం కాదు. అదియే ధ్యానము అన్నారు. ధ్యానమనగా ధ్యానం, ధ్యేయం, ధ్యాస ఈ మూడింటియొక్క ఏకత్వమే ధ్యానమని అనిల్‌కుమార్ చెప్పాడు. ధ్యాస చేసేటటువంటి వ్యక్తి ధ్యేయము చేయింపబడే వ్యక్తి ఈ ధ్యాసధ్యేయముకు మధ్యలో ధ్యానం ఈ రెండింటిని connect చేసేటటువంటిది. అదే తత్వమసి. తత్ అది. త్వం-ఇది. దీనికి దానికి link చేకూర్చవంటిది అసి. అదేవిధముగా ధ్యానము, ధ్యాసకు, ధ్యేయమునకు సన్నిహిత సంబంధ బాంధవ్యమును చేకూర్చనది. కాని ఇది అసాధ్యము. మానవుడు ధ్యానమునకని గంటల కొలది కూర్చుంటున్నాడు. కాని ఒక్క క్షణమైన మనస్సును తాను నిల్ప గలుగుతున్నాడా? లేదు. అలాంటి ధ్యానం చేసి ప్రయోజనము ఏమిటి?

కనుక ధ్యానము నిమిత్తమై గంటలకొలది కాలము వ్యర్థము గావించటము సార్థక

srisathyasaivachanamrutam

మనిపించుకోదు. నీవు నీ కర్మలయందు మనసునుంచి కర్మల నాచరించు. అదే ధ్యానము, ధ్యానముగా చక్కని చిన్నమాటలతో చెప్పాలంటే మనసునకు పని ఇవ్వటమే. పని లేకుండా ఉన్నప్పుడు ఈ మనస్సు అనేక రకములుగా పరుగెడుతుంది. కనుక మనస్సుకు పని ఇవ్వటమే ధ్యానము. ఆ పని ఎట్టి పని ఇవ్వాలి అనేది విచారణ చేయాలి. పవిత్రమైన పరోపకారబద్ధమైన ఆనందవంతమైన, స్వార్థరహితమైన పనిఇవ్వాలి. ఈ పని ఎట్టిది చేయాలనే విచారణే discrimination knowledge ఆ discrimination knowledge కి determination చాలా అవసరం. ఈ determination, discrimination రెండింటి ఏకత్వం చేతనే practical knowledge ప్రారంభమవుతుంది. కనుక ఈనాడు మనం Bookish knowledge తో superficial knowledge, General knowledge తోనే కాలము వ్యర్థము చేస్తున్నాము. ఈనాడు చేసే ధ్యానమంతా superficial ధ్యానం అని చెప్పాడు అనిల్‌కుమార్. ధ్యానంలో కూర్చుని ఉంటూ దేనిని ధ్యానం చేస్తున్నావు?

అనేకమంది అనేకవిధములుగా చంచలత్వాన్ని అభివృద్ధి పరచుకుంటున్నారు. Meditationలో కూర్చుంటారు. భార్యను ఏమే చాకలివాడు గుడ్డలు తెచ్చాడా? తరువాత వంటయింటిలో వాసనంతా వచ్చి చేరుతూ ఉంటుంది. ఏమే వేపుడంతా మాడిపోతుంది. చూసుకో. ఇదా మెడిటేషన్. Meditation అంటే ఇది కాదు. ఇదంతా కేవలం ఒక విధమైన concentration ఈ concentration అనేది below sense తో కూడి ఉంటుంది. ఇది reading, writing, walking, talking eating driving వీటికి అన్నిటికీకూడా concentration కావలసిందే. ఈ concentration లేకపోతే ఒక్క క్షణమైన మానవుడు జీవించలేడు. కాబట్టి ఈ concentration కోసం Meditation చేస్తున్నామంటారు. ఈ concentration కు Meditation అవసరం లేదు. ఇది way of life ఈ concentration ఏమిటంటే సహజమైంది. దీనికి time ఎందుకు మనం waste చేసుకోవాలి.

concentration అనేది below senses. Meditation beyond senses. Below senses నుండి beyond sensesకు travel చేయాలంటే

sri sathyasai vachanamrutam

మధ్యలో ఒక పెద్ద బోర్డరు వస్తుంది. ఆ బోర్డరు పేరు contemplation. Concentration, contemplation, meditation ఈ contemplation దాటటం చాలా కష్టము. ఈ concentration అనేది మనకు చాలా deepగా కుదిరిన తరువాతనే ఈ contemplationను కొంతవరకు క్రాస్ చేయవచ్చును. ఇది పెద్ద సమస్యగా ఏర్పడుతుంది. Meditation అనేది ఇన్ని విధముల సమస్యలతో కూడినదికాదు. easy path transendental Meditation అని ఇంకా అనేక పేర్లు పెడుతున్నారు మెడిటేషన్‌కు ఒక్కదాని పైన మనస్సు నిలవటమనేది ఎవ్వరికి సాధ్యము కాదు. అన్ని పనులు concentration తోనే చేయ్యాలి.

కనుక నా ఉద్దేశ్యమేమిటంటే ఏపని అయినా చేయి. ఆఫీసుకు వెళ్ళు నీ duty నీవు చేయి. వంట ఇంట్లో చూసుకో. పిల్లల బాధ్యత చూసుకో. ఎన్ని చూసుకున్నప్పటికిని work will be transformed into worship అదే meditation. ఏ పని చేసినా భగవత్ప్రీత్యర్థముగా చేయి. అదే meditation. సర్వ కర్మ భగవత్ప్రీత్యర్థం అది లేకుండా ఇది నాది, ఇది భగవంతునిది అని divide చేస్తే ఇది చాలా ప్రమాదము కనుక ఈ రెండింటినీ మనము విభాగము చేయకూడదు. అన్ని కర్మలు భగవత్ కర్మలే. విశ్వం, విష్ణు స్వరూపం. అంతా దైవ స్వరూపముగా ఉన్నప్పుడు తనది వేరు ఈశ్వరునిది వేరు అని ఎక్కడ ఉంటున్నాది. అన్నీ భగవంతుని నుండే పుట్టాయి, అన్నీ భగవంతునియందే నిలిచాయి. అన్నీ భగవంతునియందే లీనమైపోతున్నాయి. దీనినే అనేక పర్యాయములు చెప్పాను.

**నీటియందె పుట్టి నీటనే నిలచి**
**నీటి యందడంగు నీటి బుడగ**

పుట్టినది నీటిలో. నిలచింది నీళ్లలో. లయమయ్యేది నీటిలో. మనం పుట్టినది విశ్వరూపంలో. పెరిగేది విశ్వరూపంలో, లయమయేది విశ్వరూపంలో. అంతటికి ఒక్కటే ఒక్కటి. కనుక నరుడు బుద్బుదంబు నారాయణుండు నీరు. Water లేకుండా bubble ఉండడానికి వీలులేదు. ఇవి రెండూకూడా అన్యోన్యాశ్రయం అవినాభావసంబంధము. నీవు meditation మీద ప్రత్యేకంగా టైము వేస్టు చేయటం మంచిది కాదు. నీవు ఏదిచేసినా దైవకార్యంగా చేయి. అదే

sri sathyasaivachanamrutam

easy path మానవత్వం లోపల నీవు దైవత్వాన్ని లక్ష్యమునందు ఉంచుకో. పారమార్థిక దృష్టితో ప్రాకృత కర్మలు నీవాచరించు. అదే నిజమైన ధ్యానము. ప్రాకృతమైన కర్మలు నీవు విసర్జించ నక్కరలేదు. పారమార్థ సంబంధమైన కర్మలు ప్రత్యేకంగా నీవాచరించ నక్కరలేదు. రెండింటి యొక్క ఏకత్వమే నిజమైన ఆత్మతత్త్వము.

ఇది ఏమిటి? బట్ట. దీనిని చక్కగా discrimination చేసినప్పుడు this is not cloth. This is bundle of threads. This is thread. This is cotton, cotton, thread, cloth ఒక్కటే. అందువల్లనే నీవుకూడా you are not one person three. The one you think you are physical, the one others think you are mental, the one you really are Atma. ఈ మూడింటియొక్క ఏకత్వమే మానవత్వము. ఇదే meditation. శరీరము, మనస్సు ఆత్మలయొక్క సమ్మిళత స్వరూపము. Meditation ఈ మూడువేరుకావు. ఈ మూడు ఒక్కటే. ఈ మూడింటియొక్క ఏకత్వాన్ని నీవు భావించటమే సరియైన meditation. శరీరాన్ని హింసించటము, మనసును బాధించటము, మాధవుని ప్రేమించటము ఎలా సాధ్యమవుతుంది? జీవులను బాధించి దేవుని పూజించటం యిది meditation కాదు. అందరిని ప్రేమించు. అప్పుడే దీనికి సరియైన అర్థం వస్తుంది. కనుక meditation అనేది దైవభావంతో నీవు ఏ కర్మలు చేసినా అదంతా మెడిటేషనే. ఈ విధమైన దీనిని భావించి నిత్య జీవితంలో సత్యమైన తత్త్వాన్ని మనం అనుభవములోకి తెచ్చుకోవాలి.

## దైవము కానిది జగత్తులో ఒక్కటీ లేదు

అంతా దైవస్వరూపమే. కారణంమేమిటి? ఎక్కడ చూసినా పంచభూతములయొక్క స్వరూపమే. ఈ పంచభూతములే పరమాత్మ స్వరూపాలు. ఈ five elements లేకపోతే జగత్తేలేదు. శబ్దస్పర్శరూపరసగంధాదులు. ఆకాశం ఎక్కడోఉన్నదని భావిస్తాం మనము. ప్రతిదానికి re-action, re-sound, reflection మంచి చూసి, మంచి చేసి, మంచిని అనుభవించు. అదే నిజమైన తత్త్వము. నీవు మంచిని పొందాలనుకుంటే మంచిచేస్తేనే మంచి రిజల్టు వస్తుంది. నిత్యజీవితములో ప్రతి చిన్న విషయములో మనకి ఆ re-action, re-sound, reflection కనుపిస్తూ ఉంటుంది. ఒక Cameraman flash తీసుకువచ్చి



sri sathyasai vachanamrutam

click చేస్తాడు. ఆ flash లోపల ఎంతప్రకాశం వచ్చిందో తక్షణం అంత darkness కూడా వస్తుంది. అదే reflection మనము ఒక కొండ దగ్గరకు పోయి ఓ అని అరుస్తే కొండలోంచి కూడా ఓ అని re-sound వస్తుంది. అదేరీతిగా re-action నేను ఈ table ను గట్టిగా కొట్టాను. నేను టేబులును గట్టిగా కొట్టానని నీవు అహంకారముతో చెప్పుకుంటున్నావు. Table కూడా నిన్నింత గట్టిగా కొట్టింది. నీకు దెబ్బతగిలింది. కనుక table ను నీవు కొట్టటమే కాదు table కూడా నిన్ను కొట్టింది. Re-sound and reflection ఎక్కడ చూసినా ఉంటుంది. కనుక మంచి act చేయి. మంచి sound చేయి. మంచి భావాలను తలచుకో. అదే నీకు మంచి feeling ఇస్తుంది. ఇంక ప్రకృతి అంతా అద్దము వంటిదే. నీవు ఏమి చేసినా ఆ reflection ఆ అద్దంలో కనిపిస్తుంది. ఆ reflection నీవు ఏ విధంగా దూషిస్తావో నీకావిధమైన ఫలితమే వస్తుంది.

**మానవత్వము దైవత్వముతో కూడి ఉంటుంది**

కనుక మంచిగా ఉండాలి. Be good, do good, see good. This is the way to God. ఈ సత్యాన్ని మీరు గుర్తించి వర్తించండి. అదే ఎక్కడ ఉంది. అదే ఆకాశమంటారు. ఈ ఆకాశమెక్కడవుంది? పైకి చూస్తారు. ఈ శబ్దమే ఆకాశము. నేను మాట్లాడుతున్నాను. ఇదీ ఆకాశము సర్వత్రా ఆకాశముంటున్నాది. కనుక లేదని చెప్పటానికి ఎలా సాధ్యమవుతుంది. మనం గాలి పీల్చుకుంటున్నాం. ఇక్కడ గాలి వుంది. కాని మనకి కనిపించటం లేదు. మన చుట్టూ గాలి వుంది. కంటికి కనిపించదు. చేతికి చిక్కదు. లేదనటానికి వీలవదు. ఉంది కానీ కనుపించదు. కనుపించనంతమాత్రమున లేదని చెప్పటానికి వీలుకాదు. సూర్యుడు చక్కగా ప్రకాశిస్తున్నాడు. కనులు లేని వానికి సూర్యుడు కనుపించడు. సూర్యుడు లేడంటాడు. వానికి లేడు కాని అందరికి లేడా? అదేరీతిగా దైవత్వం ఎక్కడ చూసినా ఉంటుంది. విశ్వాసం లేని వారికి కనిపించదు. కాని కన్పించనంత మాత్రమున లేదని చెప్పటానికి వీలులేదు. ఉన్నది. అదేరీతిగా మానవత్వము కూడా సర్వత్ర వ్యాపించిన దైవత్వముతో కూడి ఉంటుంది. ఒకే వ్యక్తి జగత్తు లోపల నీటిపై తైలపు బొట్టువలె జీవించటానికి సాధ్యంకాదు.

సమాజం ఉంది. సమాజమును వదలి దూరంగా పోవటానికి సాధ్యంకాదు. ఈ సమాజం

srisathyasaivachanamrutam

ఎక్కడనుండి వచ్చింది? సమ్ ఆజ్ సమాజ్. ఏమిటనగా అనేకత్వము. అజ్ అనగా భావము. అనేకత్వమైన భావముతో కూడిన ఏకత్వమే సమాజము. మానవుడుకూడా క్రోడీకరింప చేసిన కర్మల ఫలితమునే ఒక్కచోట చేర్చే సమాజమునకే సమాజము అని పేరు. ఈ సమాజమునకేది life? ఐకమత్యమే సమాజముయొక్క life. ఈ unityనే purity - purityనే divinity. unity లేక purity లేక Divinity రావటానికి వీలులేదు. ఈ unity భిన్నమైపోతుంది. Unity భిన్నంకావటం వలన enemity start అవుతుంది. కనుకనే ఈ enemityని మనం దూరం చేయాలి. Purityలో unityని develop చెయ్యాలి. అప్పుడు Divinity మనకు automaticగా లభ్యమవుతుంది. సత్ చిత్ రెండింటియొక్క ఏకత్వమే ఆనందము సత్ is sugar. Chit is water. water, sugar రెండూ mix చేస్తే syrup అయిపోతుంది. no sugar, no water, no syrup.

**(తేది. 02-11-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam